

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 70 | కర్నూలు | శనివారం 18-04-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

### 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం
### అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు
### రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
### ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి
### ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (శ్రీచక్ర) : మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మొడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ పక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

# వైసిపి రాజకీయ దురుద్దేశ విమర్శలు

### వాటిని పట్టించుకోమన్న అయ్యన్న పాత్రుడు



అరకులోయ,ఏప్రిల్17 (శ్రీచక్ర) : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో వెలసిన శ్రీ శాంతామణి దేవి పండుగ వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. సకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై అయ్యన్నపాత్రుడు తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్ర ఖజానా మొత్తాన్ని కేవలం అమరావతిపైనే ఖర్చు చేస్తున్నారని వైసీపీ చేస్తున్న విమర్శలను స్పీకర్ తోసిపుచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. ఇలాంటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో వైసీపీ నేతల గురించి మాట్లాడటం ఇష్టం లేదు. వారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

# రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

### ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా
### జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30వేల మంది మృతి
### ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి


గుంటూరు,ఏప్రిల్17(శ్రీచక్ర) రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని



పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

### లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
### ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
### ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
### బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
### చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రా హుల్ తీవ్రంగా విమర్శలు
### రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు




న్యూఢిల్లీ,ఏప్రిల్17(శ్రీచక్ర) : ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానించడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతో ందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలనుకున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రిని ఉద్దేశించి వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# జనగణనలో కొత్త విధానం.. స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం

అమరావతి, ఏప్రిల్ 17(శ్రీచక్ర) : ఏపీలో జనగణనలో భాగంగా కొనసాగుతున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్వీయ లెక్కింపునకు అవకాశం కల్పించామని ఏపీ సీఎస్ జి.సాయిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సీఎస్ సర్క్యులర్ జారీ చేశారు. పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు 15 రోజుల ప్రత్యేక అవుట్‌రీచ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. అన్నివర్గాల ప్రజలను చేరుకునేలా థీమాటిక్ డ్రైవ్ కొనసాగుతోందని ఏపీ సీఎస్ వ్యాఖ్యానించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సిబ్బంది, కార్యాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖులు, సినీ నటులు, క్రీడాకారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నాఊఉ మహిళలు, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక డ్రైవ్‌లు ఉంటాయని తెలిపారు. స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రచారం చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాలు, శాండీల వరకు విస్తరిస్తున్నట్లు వివరించారు. రెసిడెంట్ వేల్ఫేర్ అసోసియేషన్స్ మీటింగ్స్ ద్వారా నగరాల్లో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 26వ తేదీన 'నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. షాపులు, ఫ్యాక్టరీలు, బ్యాంకుల్లో అవగాహన కార్యక్రమాలు, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి సెక్రటేరియట్‌లో రోజుకు 10 నుంచి 20 మంది స్వీయ లెక్కింపు లక్ష్యమని అన్నారు.




# నారీ శక్తి వందన్ బిల్లుపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయి.. మంత్రి సత్యకుమార్ ధ్వజం



విజయవాడ, ఏప్రిల్ 17(శ్రీచక్ర) : నారీ శక్తీ వందనం బిల్లుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారని ఏపీ మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారిత బిల్లుపై, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అవహేళనగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఒక దేశ ప్రధానిని పట్టుకుని జాదూఘర్, ఓ మ్యాజిషన్ అని, ఓ సైనిక శక్తిని అవహేళన చేసేలా రాహుల్ గాంధీ మాట్లాడారని.. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ.. మోదీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఆ అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవు..**

దేశ ప్రజలందరికీ రాహుల్ ఫ్రస్ట్రేషన్ అనేది తేటతెల్లమవుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ఓ ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మోదీ డెసిషన్, లీడర్ షిప్‌ని ప్రజలందరూ చూశారని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయంగా భారతదేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని ఉద్ఘాటించారు. మన సైనిక శక్తిని, దేశ భద్రతను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడటం అత్యంత హేయమని ఆగ్రహించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పేలా ప్రధాని మోదీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని ప్రస్తావించారు.

**ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా..?**

సైనికుల బలం మన దేశ భద్రత సత్తా ఏంటో తెలిసి పాకిస్థాన్ కూడా తమపై దాడులు జరిగాయని ఒప్పుకుం దని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాంటి దేశ భద్రతపై, వ్యాఖ్యలు చేశారని తెలిపారు.

# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

### ఉత్తర దక్షిణ పేరుతో విభజన సరికాదు
### ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు
### మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు
### మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు
### డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి
### వారి సీట్ల పెపునుని అడ్డుకోవడం సరికాదు
### లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా

న్యూఢిల్లీ,ఏప్రిల్17(శ్రీచక్ర) : లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. ఢిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు.

# సంపాదకీయం

## కార్పొరేట్ ప్రపంచంలో భద్రతా లోపాలు..

ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్నాయి.. ఐపీఎల్ సీజన్ జరుగుతోంది.. గల్ఫ్ శాంతి చర్చలు చర్చనీయాంశంగా మారాయి. నాసిక్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)లో సహోద్యోగులు తమను బెదిరించి, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎనిమిది మంది మహిళలు ఆరోపించారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదుచేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నిందితుల్లో టీసీఎస్‌లో పనిచేసే హెచ్ఆర్ ఉద్యోగులు, డెలివరీ పార్ట్‌నర్లు, ఇతర ఉద్యోగులు ఉన్నారు. బలవంతం చేయడం, లైంగిక వేధింపులు, పెళ్లి పేరుతో మోసం చేయడం, మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం వంటి అనేక ఆరోపణలను బాధితులు చేశారు. ఈ కేసులో ఒక మహిళతో సహా మొత్తం ఏడుగురిని అరెస్టు చేశారు, మరో నిందితురాలు పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన ఉద్యోగులను కంపెనీ సస్పెండ్ చేసింది. తనిఖీల్లో సహకరిస్తున్నామని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కేసులో నమోదైన మొదటి ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేశారు. బాధితురాలికి 2022లో నిందితుడితో పరిచయం ఏర్పడింది. నిందితుడు ఆమె స్నేహితుడే. ఇద్దరూ ఒకే కాలేజీలో చదువుకున్నారు, తరచుగా కలుస్తుండేవారు. తాను పనిచేస్తున్న కంపెనీలోనే ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తానని నిందితుడు హామీ ఇచ్చారు2022 జులైలో శారీరక సంబంధం కోరుతూ ఆ మహిళపై నిందితుడు ఒత్తిడి తెచ్చారు. అభ్యంతరం తెలపడంతో పెళ్లి ప్రతిపాదన తెచ్చారు. ఆలోచించి తన నిర్ణయం చెబుతానని ఆమె బదులిచ్చారు. అయితే, కాలేజీ అయిపోయిన తర్వాత తరచూ ఆమెను కలవడానికి పిలిచేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత తను పనిచేసే టీసీఎస్ కంపెనీలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని నిందితుడు సూచించారు. ఆపై ఆమె కంపెనీలో అసోసియేట్ పోస్టుకు ఎంపికయ్యారు. ఒకే కంపెనీ కావడంతో అక్కడ కూడా వారు తరచుగా కలుస్తూ ఉండేవారు. ఈ కంపెనీలోనే నిందితుడికి పరిచయమున్న ఒక పురుష, ఒక మహిళా ఉద్యోగితో బాధితురాలికి పరిచయం ఏర్పడింది. వీరు నలుగురు తరచూ కలిసి ఉండేవారు. క్యాంటీన్‌కు లేదా బయట తిరగడానికి కలిసి వెళ్లేవారు. ఈ సమయంలో నిందితుడు, మిగిలిన ఇద్దరు కలిసి బాధితురాలితో 'నీ మతం చెడ్డది, మా మతం మంచిది' అని చెబుతుండేవారు. ఆమె మతం గురించి చెడుగా మాట్లాడేవారు. 2024 ఆగస్టులో నిందితుడు ఈ బాధితురాలిని ఒక రిసార్ట్‌కు తీసుకువెళ్లి అక్కడ బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకున్నారు. ఆ తర్వాత వారిద్దరి సంబంధం గురించి కుటుంబ సభ్యులకు చెబుతానని బెదిరిస్తూ ఆయన కంపెనీ స్నేహితుడు కూడా బాధితురాలిని నుంచి శారీరక సంబంధం కోరారు. ఇద్దరు పురుష స్నేహితులు కలిసి, బాధితురాలి మతం చెడ్డదని, వారి మతాన్ని స్వీకరించాలని చెబుతుండేవారు. దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడానికి ప్రయత్నించేవారు. ఈ క్రమంలోనే ఆమెతో సాన్నిహిత్యం పెంచుకోవడానికి కూడా ప్రయత్నిస్తుండేవారు. తర్వాత 2026 ఫిబ్రవరిలో ఒక మహిళ నుంచి బాధితురాలికి ఫోన్ వచ్చింది. ఆ మహిళ నిందితుడి భార్య అని, వారికి ఇద్దరు పిల్లలున్నారని తెలిసింది. దీంతో, "మొదటి భార్య ఉండగా నన్ను ఎందుకు మోసం చేశావు?" అని నిందితుడిని బాధితురాలు ప్రశ్నించారు. దానికి నిందితుడు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. "నీతో పెళ్లికి నాకెప్పుడూ ఆసక్తి లేదు" అన్నారాయన. ఇలా నిందితుడు, ఆయన స్నేహితుడు, మరో మహిళా ఉద్యోగి కలిసి బాధితురాలి మతపరమైన మనోభావాలను కూడా దెబ్బతీశారు. నిందితుడు మొదటి పెళ్లిని దాచిపెట్టి, అబద్ధం చెప్పి, పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి బాధితురాలితో శారీరక సంబంధం పెట్టుకున్నారు. పదేపదే లైంగిక వేధింపులకు గురిచేశారు. డెలివరీ పార్ట్‌నర్‌గా ఉన్న నిందితురాలిపై వచ్చిన ఆరోపణలను ఆమె తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. వారు స్పందించగానే ఈ కథనాన్ని అప్‌డేట్ చేస్తాం. ఇదే సమయంలో ప్రముఖ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ కార్యాలయంలో 2020 నుంచి సాగుతున్న లైంగిక వేధింపులు, బలవంతపు మతమార్పిడి యత్నాలు బయటపడ్డాయి. ఇవి ఇప్పుడు ఐటీ ఉద్యోగాలు చేసే యువతుల తల్లిదండ్రుల్లో గుబులు రేపుతున్నాయి. ఉద్యోగ అవకాశం చూపి యువతులను లొంగదీసుకోవడం, మతపరమైన వేధింపులకు గురిచేయడం, సామూహిక అత్యాచారాలు జరగడం వంటి ఘోరాలు వెలుగుచూశాయి. ముంబై పోలీసులు 40 రోజుల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించి ఈ ఘోరాన్ని బయటపెట్టారు. ఏడెనిమిది మంది మహిళా పోలీసులను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా టీసీఎస్‌లో చేర్పించి, హెచ్ఆర్ విభాగంలో పనిచేసే మహిళా ఉద్యోగిని ట్రాప్ చేశారు. వాట్సాప్ గ్రూపులు, మతపరమైన సందేశాలు, బాధితుల వాంగ్మూలాలు ఆధారంగా ఆరుగురు పురుష ఉద్యోగులు, ఒక మహిళా హెచ్ఆర్ అధికారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఆసిఫ్ అన్సారీ, షఫీ షేక్, దానిష్, షారుఖ్ ఖురేజీ, రెజా రహ్మాన్, తౌసీఫ్ అత్తర్ ఉన్నారు. వీరు కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ నడుపుతూ, హిందూ యువతులను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, పెళ్లి చేసుకుంటామని మాటిచ్చి, లైంగికంగా వేధించారు.


## రానున్న ఎన్నికల్లో అందరూ సమిష్టిగా పనిచేసి.. మన తెదేపా అభ్యర్థనను గెలిపించుకోవాలి..



- -వలసల వైసీపీ నాయకులతో జాగ్రత్తగా ఉండాలి
- -మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెదేపా పార్టీ మరింత బలంగా ఉంటుంది
- -తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నారా లోకేష్ అభినందనలు
- -టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి

మంత్రాలయం , ఏప్రిల్ 17, (శ్రీచక్ర) : రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి, పంచాయతీ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి మన తెదేపా అభ్యర్థులను గెలిపించుకుంటామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కా రెడ్డి అన్నారు. శుక్రవారం అమావాస్య పురస్కరించుకొని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి మఠం పీఠాధిపతులు సుభదేంద్ర తీర్థులు శేష వస్త్రము కప్పి, ఫల ఆశీర్వదించారు. అనంతరం ప్రవేయిట్ గృహంలో టిడిపి మండలాధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో జరిగిన తప్పులను సరి చేసుకుని, రాబోయే ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. ముఖ్యంగా వలసల వైసీపీ నాయకులతో మనం జాగ్రత్తగా ఉండాలని, అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా అధికారం లేనప్పుడు మరొక రకంగా వ్యవకరిస్తుంటారన్నారు. టిడిపి జెండా పట్టిన కార్యకర్తకే సర్పంచు , ఎంపీటీసీ, జెడ్పిటిసి , అభ్యర్థులను ప్రకటిస్తేనే ఎన్నికల్లో గెలుస్తామని తెలుగు దేశం పార్టీ అధినేత ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , అభిప్రాయం జరిగిందన్నారు. టీడీపీ కార్యకర్తల్లో అసంతృప్తి ఉ ఒడడం వాస్తవం అని అధికారం వచ్చినా కార్యకర్తల పనులు కావడం లేదని ,ముఖ్యంగా రెవెన్యూ , పోలీసు స్టేషన్ లో టిడిపి కార్యకర్తలకు పనులు జరగడం లేదని , ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని , త్వరలోనే అందరికీ న్యాయం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. రెవెన్యూ వ్యవస్థ భ్రష్టు పట్టిందని , ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. త్వరలో మంత్రాలయం టీడీపీ మండలాధ్యక్షుడు పన్నగ వెంకటేష్ స్వామి తో కలిసి తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ను కలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి , కోసిగి నాయకులు జ్ఞాన ప్రకాష్ ,బిసి సెల్ జనరల్ సెక్రెటరీ వట్టప్ప నరసింహ , మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏబు , నాయకులు హండే హనుమంతు , వట్టెప్ప చిన్న సుంకప్ప , చిన్నభీమ , సున్నం రఘు , రామకృష్ణ , గనెకంటి గురురాజ్ , టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాలలో అట్టహాసంగా ప్రారంభమైన 'సిగ్నేచర్ ఇండియా' ఎగ్జిబిషన్ మరియు సేల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





నంద్యాల, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న డి.వై.ఆర్ ఫంక్షన్ హాల్‌లో 'సిగ్నేచర్ ఇండియా' ఎగ్జిబిషన్ మరియు సేల్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రదర్శనను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎగ్జిబిషన్‌గా పేరుగాంచిన 'సిగ్నేచర్ ఇండియా'ను నంద్యాల ప్రజల ముందుకు తీసుకురావడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 45 మందికి పైగా ప్రముఖ డిజైనర్ల ఉత్పత్తులు ఒకే చోట లభించడం నంద్యాల వాసులకు మంచి అవకాశమని తెలిపారు. నిర్వాహకులు సుభాస్, రూప మాట్లాడుతూ రెండు రోజుల పాటు (ఏప్రిల్ 17 మరియు 18) జరిగే ఈ ప్రదర్శనలో సరికొత్త మోడల్స్ కలిగిన దుస్తులు , జ్యువెలరీ , మరియు లైఫ్ స్టైల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా వేసవి మరియు పెళ్లిళ్ల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక డిజైన్లను ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు . అలాగే ఇక్కడ లక్కీ డ్రాను ఏర్పాటు చేయడం జరిగిందని అలా లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి వన్ గ్రామ్ గోల్డ్ ను అతిధుల చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నంద్యాల పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పసుపులేటి జనార్ధన్, మాజీ కౌన్సిలర్ నాగార్జున, కామిని మల్లికార్జున, దీపక్ రెడ్డి, పిట్టల అనీఫ్, అడ్వకేట్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వసతులు కల్పనే లక్ష్యంగా పనిచేస్తా. ఎమ్మెల్యే ఆదిమూలం





వరదయ్యపాలెం ఏప్రిల్ 17(శ్రీ చక్ర) చమర్తి కండ్రిగ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలంసత్యవేడులో సంఘ మిత్రాలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేసత్యవేడు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వసతులు కల్పనే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం సత్యవేడు మండలం చమర్తి కండ్రిగ లో విద్యుత్ శాఖ నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధికారులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు ఎల్లవేళలా విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఇక్కడ విద్యుత్ సబ్ స్టేషన్ కు కృషి చేసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు, ప్రభుత్వానికి ఎమ్మెల్యే ఆదిమూలం కృతజ్ఞతలు తెలిపారు. సంఘ మిత్రాలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేతదుపరి సత్యవేడు లోని వెలుగు కార్యాలయం కు చేరుకొని సంఘ మిత్రాలకు మొబైల్ ఫోన్ ల పంపిణీ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల సభలో అక్క చెల్లెమ్మలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు సంఘ మిత్రాలు అందుబాటులో ఉంటూ వారికి సకాలంలో రుణాలు మంజూరు చేయించాలని, ఎప్పటికప్పుడు లెడ్జర్లు నింపి లెక్కలు సరిచూడాలని ఎమ్మెల్యే కోరారు. సంఘ మిత్రాలు తమ పరిధిలోని మహిళా సంఘాలు, సభ్యులకు మరింత చేరువకావడానికి ప్రభుత్వం వారికి ఉచితంగా మొబైల్ ఫోన్లను పంపిణీ చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, మరింత చురుగ్గా సంఘ మిత్రాలు సేవలు అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. ఈ కార్యక్రమాలకు సంఘ మిత్రాలు, మహిళా సంఘాల అక్క చెల్లెమ్మలు, వెలుగు, విద్యుత్ శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ కోలుకోలేక తేజస్విని మృతి



మంత్రాలయం , ఏప్రిల్ 17, (శ్రీచక్ర) :మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామ సమీపంలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి చెందగా , మరో 13 మందికి తీవ్ర గాయాలైన విషయం పాఠకులకు విధితమే. అయితే మెరుగైన వైద్యం కోసం వారిని కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం తేజస్విని (16)చికిత్స పొందు తూ కోలుకోలేక మృతి చెందినది. మృతదేహాన్ని పోస్టుమార్టం చెసిన అనంతరం బందువులకుఅప్పగించినట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

## ఎంపిటిసి బోయ మేకల వెంకటేష్ జన్మదినం..



మంత్రాలయం ఏప్రిల్ 17,(శ్రీచక్ర) :మండలకేంద్రమైన మంత్రాలయంలో టీడీపీ ఎంపిటిసి బోయ మేకల వెంకటేష్ జన్మదిన వేడుకలు టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు హైస్కూల్ చైర్మన్‌నరసింహులు,టీడీపీనాయకులుమద్రి శివకుమార్ , మంత్రాలయం యువకులుఅధ్వర్యంలోశుక్రవారంజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహంవద్ద యువకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి తియ్యటి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం టీడీపీ నాయకులు శాలువతోఘనంగాసన్మానించిసంబరాలు జరుపుకున్నారు.

## దాహం తీర్చుకున్న వానరం..

**కుళాయి తిప్పి నీరు త్రాగి మళ్లీ బంద్ చేసిన వానరం**

**-నీరు వృధా కాకూడదనే వానరం తపన మానవాళికి ఆదర్శం..**



మంత్రాలయం, ఏప్రిల్ 17,(శ్రీచక్ర) :ఎండల తీవ్రతకు మనుషులే కాదు జంతువులు, పక్షులు కూడా నీటి దాహంతో తహతహలాడుతాయి. శుక్రవారం నీటి దాహంతో ఒక వానరం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలోని ఒక ఇంటి బయట ఉన్న నీటి కొళాయిని చేత్తో తిప్పుకొని నీరు త్రాగి దాహం తీర్చుకుంది. మళ్లీ కుళాయిని తిప్పి నీరు వృదా కాకుండా బందు చేసిన దృశ్యం కనిపించింది. నీటిని వృధా చేయకుండా నీటి సంరక్షణ ఎంతో ముఖ్యమని భావించిన వానరం మనుషులకు ఆదర్శంగా నిలిచింది. వానరం నుంచే మనిషి వచ్చాడని చరిత్ర చెబుతున్నప్పటికీ వానరంకున్న ఆలోచన మనుషులకు లేక.. నీటిని వృధా చేసి అదే నీరు లేని సమయంలో ఆరాట పడడం రివాజగా మారింది. వర్షా కాలంలో కురిసిన వానలకు జలాశయాలు కళ కళ లాడుతున్నప్పటికీ నీటి నిల్వ భవిష్యత్తుకు అవసరం అనే ఆలోచన లేక వృధాగా సముద్రంలోకి వదలేస్తున్నారు. నీటి నిల్వలు అవసరమని ప్రతి ఒక్కరూ భావించాలి. ఇప్పటికైనా వానరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అగ్నిమాపక భద్రత - మనందరి బాధ్యత అవగాహన తోనే రక్షణ సాధ్యం

వరదయ్యపాలెం, ఏప్రిల్ 17(శ్రీచక్ర):ఫైర్ సేఫ్టీ వీక్ ఏప్రిల్ 14-20 ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-అగ్ని మాపక శాఖ... ప్రతిష్టాత్మకంగా నిర్వహస్తున్నారు. అందులో భాగంగా మోపురుపల్లి లోని పరిశ్రమల్లో కూడా అవగాహనా కార్యక్రమం చేపట్టారు. జిల్లా అగ్నిమాపక అధికారి (డి ఎఫ్ ఓ) జె.రమణయ్య ఆదేశాలు మేరకు, ఫైర్ హెడ్ కానిస్టేబుల్ ఈ.శివ శ్యామల ప్రసాద్, ఫైర్ కానిస్టేబుల్ టి.మహేశ్వర్ కుమార్, ఎక్స్ సర్వీస్ మేన్ రిజ్వాన్, డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, బాపూజీ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని అవగాహనా అంశాలు పై ప్రస్తావించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీలుపరిశ్రమల్లో చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. ఫైర్ సేఫ్టీ పరికరాలు, సిబ్బందికి శిక్షణ, రెగ్యులర్ డ్రిల్స్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రాసెసింగ్ ప్లాంట్లురసాయనాలు, యంత్రాల కారణంగా ప్రమాదం ఎక్కువ. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చన్నారు. సురక్షిత పాఠశాలలుపిల్లల భద్రతకు ఫైర్ డ్రిల్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ ప్లాన్స్ అత్యవసరం. అవగాహనతోనే రక్షణ సాధ్యం అన్నారు. సురక్షిత ఆసుపత్రులురోగులు, సిబ్బంది భద్రత కోసం తక్షణ స్పందన వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉండాలి అన్నారు. అగ్నిమాపక భద్రతా సమాజంప్రభుత్వం, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేస్తేనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యం అన్నారు."సేఫ్ ఇండస్ట్రీ ? సేఫ్ స్కూల్ ? సేఫ్ హాస్పిటల్ = సేఫ్ సొసైటీ" అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు మనం అందరం కలిసి ముందుకు సాగుదాం అన్నారు.



# నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా జలధార-జలహారతి" కార్యక్రమం నిర్వహణ

## కర్నూలు ప్రజలకు కృతజ్ఞుడిని

### బదిలీలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): కర్నూలు రూపురేఖలు మార్చాలనే నా సంకల్ప ప్రయత్నానికి నగర ప్రజలు అందించిన సహకారం ఎన్నటికి మరువలేదని, ప్రజల పట్ల ఎప్పటికి కృతజ్ఞుడిని అని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం పాత కంట్రోల్ రూం వద్దనున్న కమిషనర్ క్యాంపు కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన 9 నెలల్లో స్వచ్ఛత, పచ్చదనం, మౌలిక సదుపాయాల కల్పన, సంస్కరణలతో పాటు 'కర్నూలుకు హరితహారం', గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రివేళ పారిశుద్ధ్య పనులు, అవగాహన కార్యక్రమాలు, ఎల్ఆర్ఎస్, బిపియస్ అమలు, పీజీఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్, ఓపెన్ ఫోరం వంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు విస్తరణ, రహదారులు–డ్రైనేజీ నిర్మాణాలు, జెసిబిలతో పిచ్చి మొక్కల తొలగింపు, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు, ఈట్ స్ట్రీట్లు, వెండర్ జోన్లు, డాగ్ షెల్టర్ ఏర్పాటు, టిడ్కో గృహాల మరమ్మత్తులు, తాగునీటి పైప్లైన్ లీకేజీ సమస్య పరిష్కారం వంటి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఇందులో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు అందించిన సహకారం అద్వితీయమైనది కొనియాడారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు విద్యార్థులు, విద్యా సంస్థలు అందించిన సహకారం, వారి బాధ్యత అభినందనీయం అన్నారు. తాను వ్యక్తిగత కారణాల వల్ల ప్రభుత్వానికి పెట్టుకున్న అభ్యర్థన మేరకు బదిలీ జరిగిందని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఏమాత్రం లేదన్నారు. తమకు ప్రజాప్రతినిధులు అందించిన సహకారం వల్లే ఎన్నో వినూత్న కార్యక్రమాలు అమలు చేయగలిగామన్నారు. మున్ముందు సైతం కార్పొరేషన్‌కి ప్రజలు సహకారం అందించాలని, భవిష్యత్తులో కర్నూలుకు జాతీయ స్థాయిలో మంచి వస్తుందని విశ్వనాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోలీసు శాఖ ప్రతిష్టను చాటి చెప్పండి

### తమిళనాడు ఎన్నికల విధుల్లో కర్నూలు హోంగార్డులు

### సదరన్ రీజియన్ కమాండెంట్ యం. మహేష్ కుమార్




కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాఖ ప్రతిష్టను పెంచేలా పని చేయాలని సదరన్ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ అన్నారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాయంలోని పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా స్థాయి హోంగార్డులకు ప్రత్యేక పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హోంగార్డు కమాండెంట్ హోంగార్డుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సాధారణ ఎన్నికల విధులకు వెళ్లే హోంగార్డులకు హోంగార్డు కమాండెంట్ గారు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. తమిళనాడు రాష్ట్రంలో విధులు నిర్వహించేటప్పుడు అత్యంత ఓర్పుతో ఉండాలని, ఓటర్లతో మర్యాదగా ప్రవర్తిస్తూనే నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న మెళకువలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ జిల్లా పోలీసు యంత్రాంగానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సవాళ్లతో కూడుకున్న పోలీసు ఉద్యోగంలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. మీరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి సమర్థవంతంగా సేవ చేయగలరన్నారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణాల్లో జాగ్రత్తలు వహిస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వ్యక్తి గత ఇన్స్యూరెన్స్ లు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం నిర్వహించిన 'దర్బార్'లో హోంగార్డులు తమ సమస్యలను కమాండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ ఐ పోతల రాజు, ఆర్ ఎస్సైలు, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి. కృష్ణ మోహన్, జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి మరియు జస్టిస్ ఎ. హరి హర నాథ శర్మ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలులోని శుక్రవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



వారిని మర్యాదపూర్వకంగా కలిసి , పూల మె?క్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన నాయమూర్తి జి. కబర్థి ఉన్నారు.

## కర్నూలు జిల్లాలో 479 గ్రామాల్లో 3435 పనుల గుర్తింపుజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జలధార?జలహారతి" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జలధార – జలహారతి కార్యక్రమ నిర్వహణ పై ఇరిగేషన్ ఎస్ఈ, డ్వామా పిడితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 479 గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు 3435 పనులను గుర్తించినట్లు వెల్లడించారు. గ్రామాల్లో ఉన్న పాత చెరువులు, కుంటలు, వాటికి అనుసంధానమైన కాలువలు, వంకలు తదితర జల వనరులను పూడికతీత చేయడం, జంగిల్ క్లియరెన్స్ నిర్వహించడం ద్వారా నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించడం వంటి పనులను గుర్తించి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ చర్యల ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా చెరువుల్లో నిల్వచేసి, భూగర్భ జలాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మొత్తం గుర్తించిన పనుల్లో ఎం.ఐ. ట్యాంకులకు సంబంధించిన పనులు 380 కాగా, మిగిలిన పనులు నీటి సంరక్షణ పనులని తెలిపారు. గ్రామసభలు నిర్వహించి, ముఖ్యంగా గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల అభిప్రాయాల మేరకు పనులను గుర్తించి, పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వర్షాలు, వరదలు వచ్చినప్పుడు నీటి ప్రవాహ దిశలు, నీరు ఎక్కువగా చేరే ప్రాంతాలు వంటి విషయాల్లో గ్రామ పెద్దలకు ఉన్న అనుభవాన్ని వినియోగించుకుంటూ, వారి సమ్మతితో ప్రణాళికలు అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాకాలానికి ముందే అన్ని పనులను పూర్తి చేసి చెరువులు, కుంటలు నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణ లో వీబీ రామ్ జీ పథకాన్ని అనుసంధానం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రస్తుతం జిల్లాలో భూగర్భ జలాల స్థాయి సగటుగా 6.6 మీటర్ల లోతులో ఉండగా, దానిని 3.00 మీటర్ల వరకు పెంచే లక్ష్యంగా పనులను చేపట్టాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ చురుగ్గా పనిచేసి ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, డ్వామా పిడి నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

# పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లాలో ఉన్న ప్రతి పరిశ్రమకు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఉండాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర) : పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ జాప్యం లేకుండా పన్నుల వసూళ్ల ప్రక్రియ కొనసాగాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో జీఎస్టీ కో ఆర్డినేషన్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ మార్గాలను మెరుగుపరచడంతో పాటు పన్ను వసూళ్లలో పారదర్శకతను పెంచాలన్నారు. ఔఎఅఆఅ (నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ఓర్వకల్ నోడ్ లో భాగంగా ఉందని, దీనికి సంబంధించిన కాంట్రాక్టర్ లకు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఉందో లేదో వెరిఫై చేయాలని, అదే విధంగా జిల్లాలో ఉన్న పరిశ్రమలు జీఎస్టీ రిజిస్ట్రేషన్ తీసుకుంటున్నారో ? లేదో ? వెరిఫై చేయాలని కలెక్టర్ కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ ను ఆదేశించారు. నెడ్ క్యాప్ ద్వారా ఏర్పాటు అవ్వనున్న పవర్ కంపెనీల వివరాలు తీసుకొని జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజులు, పన్నులు సక్రమంగా కడుతున్నారా లేదా వెరిఫై చేసి పన్ను ఎగవేత జరగకుండా చూడాలన్నారు. అరియర్స్ దాదాపు రూ.190 కోట్ల వరకు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన కలెక్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా జీఎస్టీ రిజిస్ట్రేషన్లు తీసుకునే సమయంలో ఒక బ్యాంక్ అకౌంట్ ఖాతా మాత్రమే ఇస్తారని, వారికి ఆ పాన్ నంబర్ కింద ఇతర బ్యాంక్ లో కూడా ఖాతాలు ఉండే అవకాశం ఉంటుందని, సంబంధిత పాన్ నంబర్ లను జీఎస్టీ వారితో కో ఆర్డినేట్ చేసుకొని సంబంధిత పాన్ నంబర్ కింద ఉండే బ్యాంక్ అకౌంట్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ ఎల్ డి ఎమ్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 38 ప్రాజెక్ట్ లకు ఓూజ చేసుకోవడం జరిగిందని, వాటిలో ఇప్పటికే 24 ప్రాజెక్ట్ లకు జీవోలు జారీ అయ్యాయన్నారు. ఇప్పటికే 35 మంది ప్రతినిధులు స్థలాలను సందర్శించి, 10 ప్రాజెక్టులకు పునాది రాళ్లు వేశారన్నారు. మిగిలిన అగస్త్య, సిగాచి, ఎలిఫ్ తదితర పరిశ్రమలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. సంబంధిత వివరాలు అన్ని కూడా ఏపీఐఐసి వారితో కో ఆర్డినేట్ చేసుకొని జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఉందో లేదో వెరిఫై చేయాలన్నారు. కన్స్ట్రక్షన్ యాక్టివిటీ లో భాగంగా ఖీడః, పంచాయతీ రాజ్, ంఖఓూఎఆఅ, నేషనల్ హైవే కింద పని చేసే కాంట్రాక్టర్లు, ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉన్న ఏజెన్సీలు, మున్సిపాలిటీలో ఉన్న ఏజెన్సీల కింద మొత్తం పనులు మరియు ప్రాజెక్టులు వివరాలు, జిఎస్టి నెంబర్ ఉన్నవారు ఎంతమంది, జిఎస్టి లేనివారు ఎంతమంది, మొత్తం ఎంతమంది కాంట్రాక్టర్లు ఉన్నారు అనే వివరాలు కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ కి ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లు (ఆఆూబ) అందరూ ఊూ ౧ఆూ కింద రిజిస్టర్ అవ్వాలని, కాంట్రాక్టర్లు ఊూ పే చేస్తున్నారో లేదో పర్యవేక్షించాలన్నారు. ఇందుకు సంబంధించి ఆఆూలకు శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో మన జిల్లా 11% వృద్ధిని నమోదు చేసి 5వ స్థానంలో ఉందన్నారు. గత ఏడాది మనం రూ.778 కోట్ల లక్ష్యాన్ని పెట్టుకోగా, 85% సాధించామన్నారు. ఊూ సంస్కరణలు మరియు రేట్ల తగ్గింపు ఉన్నప్పటికీ, కర్నూలు జిల్లా ఇతర జిల్లాల కంటే మెరుగ్గా రాణించిందన్నారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డి టీ సీ శాంత కుమారి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, డి ఎస్ ఓ రాజా రఘువీర్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా జైలును ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, ఏప్రిల్ 17 (శ్రీ చక్ర ): పంచలింగాలలోని కర్నూలు జిల్లా జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్ ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని అన్నారు. ఖైదీలలో ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు పైబడిన ఖైదీలకు అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. అనంతరం ఖైదీలకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. ఖైదీలను కోర్టు వాయిదాలకు ఖచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివ రామ చంద్ర రావు మరియు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది ఔ. అ. రామదాసు, పారా లీగల్ వాలంటీర్ హేమంత్ మరియు పురుష, మహిళా ఖైదీలు పాల్గొన్నారు

## అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి





కర్నూలు లీగల్, ఏప్రిల్ 17 (శ్రీ చక్ర ): కర్నూలు స్టాంటన్పురంలోని అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టరును పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం, వసతి సదుపాయాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయవాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. చట్టంతో విభేదించబడిన బాలలకు చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. అనంతరం జువెనైల్ జస్టిస్ బోర్డు ఆఫీస్ మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయంను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల పట్ల తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ బోర్డు మేజిస్ట్రేట్ అపర్ణ, లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది నాగప్ప, అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష, డీపీవో దివాకర్, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి ఆధార గ్రంథం శ్రీమద్రామాయణం:డాక్టర్ మల్లు వేంకటరెడ్డి,

### తితిదేఐనకల్లులో ఘనంగా ముగిసిన ధార్మిక కార్యక్రమాలు





ఆస్పరి, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): భారతీయ సంస్కృతికి మూలాధారం శ్రీమద్రామాయణమేనని, ఇంతటి ఉన్నతమైన మానవీయ విలువలు కలిగిన శ్రీమద్రామాయణాన్ని విద్యార్థులకు బాల్యం నుండే నేర్పి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆస్పరి మండలం, ఐనకల్లు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. మూడురోజులు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు కె. రామచంద్రాచారి, హార్మోనిష్టు యు. వీరేశ్, తబలిష్టు బి. ఉరుకుందు, యు. పవన్ కుమార్, గ్రామ పెద్దలు బోయ గోవిందు, కేశం వీరారెడ్డి, నాగన్న, వెంకటేశ్, రామాంజనేయులు, తలారి వీరసేను, వి.నాగన్న, తిక్కస్వామి, కె. రామచంద్ర, పవన్, యు. సుధాకర్, యు. రంగన్న, యు. కృష్ణమూర్తి, ఫోటో గ్రాఫర్ ఆదినారాయణ, టి. లాలప్ప, మల్లన్నతోపాటు భజన బృందం సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ మహాప్రసాదం అందించారు.

# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

## అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కాలేజీలు స్కూళ్లలో అవగాహన కార్యక్రమం



మార్కాపురం ఏప్రిల్ 17( శ్రీ చక్ర)మార్కాపురంలోని ఓం సాయి వికాస్ పబ్లిక్ స్కూల్, ఆర్ ఎం ఎస్ స్కూల్, o1 గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ నందు అగ్నిమాపక అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. అవగాహన సదస్సు నందు పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా పాటించవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలను తెలియజేయడం జరిగింది. ఎలక్ట్రికల్ ఫైర్స్ గురించి, స్కూల్లో మరియు కాలేజీ భవనం నందు సంభవించు అగ్ని ప్రమాదాల గురించి తెలియజేసి, అవి జరగకుండా పాటించవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలను స్కూలు మరియు కాలేజీ, యాజమాన్యాలకు, విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఒకవేళ ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఏ విధంగా వాటి నుంచి నష్టాలను కాపాడుకోవాలో వివరించడం జరిగింది. అనంతరం ఈ యొక్క అవగాహన సదస్సుల నందు పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేసి, ఆ యొక్క ప్రదేశములలో అగ్నిమాపక జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి.పోస్టర్లను, అగ్నిమాపక హెల్ప్ లైన్ నెంబర్లను అక్కడ అతికించడం జరిగింది. అదేవిధంగా మార్కాపురంలోని గల 30 స్కూలు మరియు కాలేజీ నందు పోస్టర్లను,హెల్ప్‌లైన్‌నెంబర్లనుఆయొక్కస్కూలుమరియుకాలేజీ ఆవరణములలో అందరికీ కనిపించే విధంగా ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రేగలగడ్డ రామకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు



మార్కాపురంఏప్రిల్17 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని ఆధ్వర్యంలో నారీ శక్తి అభయాన్. పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన రాజకీయాల్లో మహిళలకు పార్లమెంట్లో 33% బిల్లును ప్రవేశపెట్టిన శుభ సందర్భంగా నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపిన మహిళలు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కోశాధికారి బొంతల కృష్ణ మాజీ అసెంబ్లీ కరీంనగర్ చెన్నయ్య సింగర్ సత్యనారాయణ అల్లాకుల సుబ్బారావు మొదలగు వారు పాల్గొన్నారు


## ఢిల్లీలో తెలుగు సంప్రదాయాల పరిమళం - పవిత్ర శుక్రవారపు ఆత్మీయత!



సూళ్లూరుపేట, ఏప్రిల్ 17(శ్రీచక్ర):సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆంధ్రప్రదేశ్ మహిళా ఎమ్మెల్యేలతో ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఉన్నప్పటికీ,పవిత్రమైన శుక్రవారం రోజున మన తెలుగు ఇంటి సంప్రదాయం వెల్లివిరియడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, తమతో ఉన్న ఆడబిడ్డలందరికీ ఎంతో ఆత్మీయంగా బొట్టు పెట్టి, పసుపు కుంకుమలతో పాటు 'సారె' బహుకరించి గౌరవించడం జరిగిందన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మన మూలాలను, ఆచారాలను మర్చిపోకూడదని చాటిచెప్పిన శబరికి, విజయశ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాంతం ఏదైనా, పదవి ఏదైనా.. మన తెలుగు వారి ఆత్మీయత, సంస్కృతి ఎప్పటికీ వెలకట్టలేనివి. ఈ మధుర క్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు.

## నేడు కాజులూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాజులూరు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర) శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్ . ఉదయ్ భాస్కర పేర్కొన్నారు .33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధిలో కాజులూరు , ఐతపూడి, తిప్పరాజుపాలెం ఒంటితాడి ,గ్రామాలకు సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా సప్లై నిలిపివేయిదురని కావున విద్యుత్ వినియోగదారులు అందరూ గమనించి సహకరించాలని ఉదయ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



**రేణిగుంట మండలం ఎర్రంరెడ్డి పాలెం–**
**తుక్కివాకం సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ యార్డులో భారీగా గంజాయి దగ్ధం**
**సుమారు 4100 కిలోల గంజాయి పూర్తిగా నాశనం**
**దాదాపు రూ.20 కోట్ల విలువైన మాదక ద్రవ్యాల ధ్వంసం**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమక్షంలో ప్రత్యేక ఎలక్ట్రికల్ యంత్రంతో దహనం**
**జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన అమలు చర్యలు**
**గంజాయి రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా**





తిరుపతి, ఏప్రిల్ 17(శ్రీచక్ర):తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులకు సంబంధించిన మాదక ద్రవ్యాలను, రేణిగుంట మండలం పరిధిలోని ఎర్రంరెడ్డి పాలెం తుక్కివాకం సాలిడ్ వెస్ట్ డంపింగ్ డంపింగ్ యార్డులో చట్టపరమైన విధానాల ప్రకారం పూర్తిగా నాశనం చేయడం జరిగింది. మొత్తం సుమారు 4100 కిలోల గంజాయిని ప్రత్యేక ఎలక్ట్రికల్ యంత్రం సహాయంతో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సమక్షంలో దహనం చేయగా, దీని మార్కెట్ విలువ దాదాపు రూ.20 కోట్ల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిర్మూలనపై కఠినంగా వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక వ్యవస్థ ద్వారా ఐజీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో నియంత్రణ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా స్థాయిలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. యువతకు అవగాహన కల్పించేందుకు లక్షమంది విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆన్‌లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో జిల్లాలో స్వాధీనం చేసుకున్న గంజాయిని నాలుగు వేల కిలోలకు పైగా దగ్ధం చేసినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలపై పోలీసులు నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటున్నారని, గంజాయి వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. తిరుపతి వంటి ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతంలో మాదక ద్రవ్యాలకు ఎలాంటి అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువతలో ఆరోగ్య సమస్యలు, మానసిక అస్వస్థత, చదువుపై నిర్లక్ష్యం, కుటుంబ సంబంధాల్లో విఘాతం వంటి అనర్థాలు కలుగుతాయి. అదనంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు నేరప్రవర్తన వైపు మళ్లే ప్రమాదం ఉండటంతో సమాజంలో శాంతిభద్రతలకు ముప్పు ఏర్పడుతుందని అన్నారు. అలాగే సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం కీలకం గంజాయి వినియోగం, రవాణా, విక్రయాలపై ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకటరావు (పరిపాలన), రవి మనోహర చారి (శాంతిభద్రతలు) , సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు,ఈగల్, ఎక్సైజ్ శాఖ అధికారులు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలు నమోదు చేసుకోవాలి

**పోరాటాల ఫలితంతో కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణ - ఐఎఫ్టియు సహాయ కార్యదర్శి సిద్దు**




రామచంద్రపురం, ఏప్రిల్ 17( శ్రీచక్ర)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలను తిరిగి మార్చి1,2026 న అమల్లోకి తీసుకువచ్చిన నేపథ్యంలో, కూటమి ప్రభుత్వానికి కార్మికుల తరపున కృతజ్ఞతలు ఐ. ఎఫ్. టీ.యూ కార్మిక సంఘాల జిల్లా ఉమ్మడి సహాయ కార్యదర్శి బి. సిద్ధ తెలిపారు. ఈసందర్భంగా సిద్ధ మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం సెప్టెంబర్ 20, 2020 భవన నిర్మాణ ఇతర కార్మిక సంక్షేమ బోర్డును మూసివేసిందని,గత ఆరు సంవత్సరాల నుంచి కార్మిక సంఘాలు బోర్డును తెరవాలని అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు కార్మికుల నిరంతర పోరాటాల ఫలితంగానే మార్చి1 ,2026 న కార్మిక సంక్షేమ బోర్డు ను పునరుద్ధరణ జరిగిందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్మిక సంక్షేమ బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులకు పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కార్మికుని కుమార్తెలకు వివాహానికి రూ.20,వేల రూపాయలు వివాహ కానుక, మొదటి రెండు కాన్పులకు రూ.20, వేల రూపాయలు ప్రసూతి సహాయం, సహజ మరణం జరిగిన పక్షంలో నామినీకి రూ.60, వేల రూపాయలు సహాయం, దహన సంస్కారాల నిమిత్తం రూ.20, వేలుఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు.ఈ పథకాల ప్రయోజనాలు పొందాలంటే కార్మికులు తప్పనిసరిగా కార్మిక సంక్షేమ బోర్డులో నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు చేసుకున్న వారు రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు.18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల భవన నిర్మాణ కార్మికులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలతో సమీప కార్మిక శాఖ కార్యాలయాన్ని సంప్రదించి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సిద్ధు కోరారు

## జనసేన శ్రీరామచంద్రమూర్తి పై కేసు నమోదు చేయాలి

**బాధిత మహిళలకు న్యాయం చేయాలని ఆందోళన**
**ఐదు రోజులైనా కేసు నమోదు చేయకపోవడంపై దళిత సంఘాల ఆగ్రహం**
**న్యాయం జరగకపోతే జన సమీకరణతో ఆందోళన చేపడతాం**

కాజులూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర)మండల కేంద్రమైన కాజులూరులో ఇద్దరు మహిళలకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని లేని పక్షంలో త్వరలో ఒక నిర్ణయానికి వచ్చి పోలీస్ స్టేషన్ ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామని పలువురు దళిత సంఘం నేతలు స్పష్టం చేశారు.ఈమేలకు గురువారం గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ని గత ఐదు రోజులు క్రితం పెట్టిన కేసు విషయంలో కలవడానికి వచ్చి ఆయన లేని కారణంగా బాధితురాలు సన్నపు లక్ష్మి , ఆమెకు మద్దతుగా నిలిచిన పలువురు దలళిత సంఘం నేతలు మీడియాతో మాట్లాడారు.కాజులూరు గ్రామంలో న్యాయం కోసం జనసేన నాయకుడి ఇంటి వద్దకు వెళ్లిన ఇద్దరు మహిళలను కులం పేరుతో దూషించాడని స్థానిక గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కి వచ్చి తమకు న్యాయం చేయాలని కులం పేరుతో దూషించిన అన్యం శ్రీరామమూర్తి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు సన్నపు లక్ష్మి,ఆకుల నాగదేవి అనే ఇద్దరు మహిళలు పిర్యాదు చేసిన విషయం విదితమే. దీంతో విషయం తెలుసుకున్న కుల సంఘం పెద్దలు, నాయకులు మహిళలకు అండగా నిలిచారు. సంఘటన జరిగి ఐదు రోజులు అవుతున్న ఎస్సై మోహన్ కుమార్ ఇప్పటివరకు కేసు విషయంలో సరైన సమాధానం కూడా చెప్పట్లేదు అని మాకు న్యాయం చేయాలని దళిత సంఘాలని ఆశ్రయించగా మాల మహానాడు,కమ్యూనిస్టు, బీఎస్పీ నాయకులు గురువారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కి వస్తే ఎస్సై మోహన్ కుమార్ లేకపోవడంతో ఈసందర్భంగా బాధితురాలు స్థానిక విలేఖర్లతో మాట్లాడారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంచి సిద్ధాంతాలతో ముందుకు వెళ్తున్నారని అలాంటి సిద్ధాంతాలు గల పార్టీలో ఇలాంటి నాయకులు ఉండడంతో పార్టీ ప్రతిష్టకు భంగం కలుగుతుందని బాధితులకు న్యాయం జరగాలంటే ముందుగా అన్యం శ్రీరామచంద్రమూర్తిని పార్టీ నుండి బహిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు . అలాగే రామచంద్రపురం నియోజకవర్గం జనసేన నేతలు కూడా వెంటనే స్పందించి ఈ సంఘటనపై ముందుకు వచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.రెండు రోజుల్లో బాధిత మహిళలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాజులూరు మండలంలో ప్రతి గ్రామంలోనూ జన సమీకరణ చేసి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలియజేస్తామని ఈసందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు,జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు ఏనుగుపల్లి కృష్ణ, బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మాతా సుబ్రహ్మణ్యం,విద్యార్థి సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి బుల్లి రాజు,సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు ఆదినారాయణ,గొల్లపాలెం మాజీ సర్పంచ్ బాబురావు,మాల మహానాడు కాజులూరు మండల ప్రెసిడెంట్ బుల్లెట్ రాజు,కరప మండలం ఎస్సీ సెల్ నాయకులు పులపకూర శుభ మహేష్, పోల్నాటి సూర్య చంద్ర,దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఐఆర్ కన్వీనర్ గా బిజెపి నేత సలాది శేఖర్ హర్షణ వ్యక్తం చేసిన కాజులూరు బిజెపి శ్రేణులు



కాజులూరు, ఏప్రిల్ 17( శ్రీచక్ర)బిజెపి పార్టీ నుంచి రామచంద్రపురం నియోజకవర్గం నుండి సలాది శేఖర్ ని ఎస్ఐఆర్ కన్వీనర్ గా నియమించడం పట్ల కాజులూరు బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బిజెపి నేతల చేతుల మీదుగా శేఖర్ అందుకున్నారు.దేశవ్యాప్తంగా సమగ్రమైన పారదర్శక మైన ఓటర్ జాబితాలను రూపొందించాలనే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) రెండో విడత స్పెషల్ "ఇంటెన్సివ్ రివిజన్ " ప్రక్రియను ప్రారంభించింది .ఇందులో భాగంగా రామచంద్రాపురం నియోజకవర్గం నుండి సలాది శేఖర్ ని నియోజకవర్గ కన్వీనర్ గా భారతీయ జనతా పార్టీ నియమించిన సందర్భంగా కాజులూరు మండలం బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల హర్షం వ్యక్తం చేసారు, భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల మండల కమిటీ , ఆ పార్టీ శ్రేణులు ఆ పార్టీ శ్రేణులు శేఖర్ నియామకం పట్ల వర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో త్రాగునీరు ప్రాముఖ్యతపై అవగాహన.




రామచంద్రపురం, ఏప్రిల్ 17( శ్రీచక్ర)స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "వాటర్ పాజిటివ్ ఆంధ్ర"అనే అనే కార్యక్రమం దృా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన ఈకార్యక్రమము లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రామకృష్ణ నీటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడానికి తీసుకోవలసిన చర్యలను ఈసంధర్బం గా విద్యార్థులకు తెలియజేశారు అదేవిధముగానీటివృధాని తగ్గించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను సైతం విద్యార్థులకు వివరించారు. ఈ సదస్సులో విద్యార్థులు నీటికి సంబంధించి వారి వారి అభిప్రాయాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ సారా , గీతా,తిమోతి, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొనారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు

మార్కాపురం ఏప్రిల్ 17 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని ఆధ్వర్యంలో నారీ శక్తి అభయాన్. పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన రాజకీయాల్లో మహిళలకు పార్లమెంట్లో 33% బిల్లును ప్రవేశపెట్టిన శుభ సందర్భంగా నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపిన మహిళలు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కోశాధికారి బొంతల కృష్ణ మాజీ అసెంబ్లీ కరీంనగర్ చెన్నయ్య సింగర్ సత్యనారాయణ అల్లాకుల సుబ్బారావు మొదలగు వారు పాల్గొన్నారు

# పాలల్లో ఇవి నానబెట్టి తీసుకుంటే ఊహించని శక్తి.. అసలు సంగతి తెలిస్తే!



ఖర్జూరాలను పాలల్లో నానబెట్టి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ఖర్జూరాలు , పాలు రెండూ పోషకాలతో నిండిన ఆహారాలు, వీటిని కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుంది. ఈ కలయిక శరీరానికి శక్తినివ్వడమే కాకుండా అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. శక్తిని పెంచుతుంది: ఖర్జూరాలు , పాలు రెండూ శక్తిని పెంచే ఆహారాలు. ఖర్జూరాలలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తిని అందిస్తాయి, అయితే పాలలో ఉండే ప్రోటీన్ , ఇతర పోషకాలు శక్తి స్థాయిలను ఎక్కువసేపు నిలబెట్టడానికి సహాయపడతాయి. ఉదయం ఖర్జూరాలను పాలలో నానబెట్టి తినడం వల్ల రోజంతా శక్తివంతంగా ఉండవచ్చు. పాలలో లాక్టోజ్ ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఖర్జూరాలలో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఎముకలను బలోపేతం చేస్తుంది: పాలు కాల్షియం , విటమిన్ డి కి గొప్ప మూలం, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఖర్జూరాలలో పొటాషియం , మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి, ఇవి ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. ఈ రెండింటి కలయిక ఎముకలను బలంగా , ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. బరువు పెరగడానికి సహాయపడుతుంది: ఖర్జూరాలు మరియు పాలు రెండూ కేలరీలు మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు. బరువు పెరగాలనుకునే వారికి లేదా తక్కువ బరువు ఉన్నవారికి ఈ కలయిక చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి ఖర్జూరాలను పాలలో నానబెట్టి తినడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది: పాలలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్ అయిన మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఖర్జూరాలలో మెగ్నీషియం ఉంటుంది, ఇది కండరాలను సడలించడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు ఖర్జూరాలను పాలలో నానబెట్టి తినడం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరచవచ్చు. చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు ఉన్నాయి, ఇవి చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి , చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పాలలోని విటమిన్లు , ప్రోటీన్లు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి ,జుట్టును బలంగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఖర్జూరాలు , పాలు రెండూ రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలను కలిగి ఉంటాయి. ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు , విటమిన్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. పాలలో విటమిన్ డి , ఇతర పోషకాలు కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఎలా తీసుకోవాలి: గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాలు ఖర్జూరాలు, పాలలో పుష్కలంగా ఉంటాయి. పాలిచ్చే తల్లులకు ఇది శక్తిని అందిస్తుంది . వీటిని ప్రతి రోజూ తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. 2-3 ఖర్జూరాలను రాత్రిపూట ఒక గ్లాసు పాలలో నానబెట్టండి. మీరు కావాలనుకుంటే, ఖర్జూరాలను మెత్తగా చేసి పాలలో కలిపి కూడా తీసుకోవచ్చు. రుచి కోసం కొంచెం తేనె లేదా యాలకుల పొడిని కూడా కలపవచ్చు. ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం దీనిని తీసుకోవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు లేదా రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు ఖర్జూరాలను మితంగా తీసుకోవాలి, ఎందుకంటే వాటిలో చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. పాలు పడని వారు లేదా లాక్టోస్ అసహనం ఉన్నవారు పాల బదులు బాదం పాలు లేదా సోయా పాలు వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించవచ్చు. ఏదైనా ఆహారాన్ని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. పాలల్లో నానబెట్టిన ఖర్జూరాలను కూడా తీసుకోవడం ఉత్తమం.

# ఈ సాధారణ అలవాట్లతో ఆరోగ్యానికి డేంజర్... మార్చుకోకుంటే అంతే సంగతి!



చాలామంది ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు. అయితే ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ఆరోగ్యకరమైన అలవాట్లను కూడా చేసుకోవాలి. కానీ మనకు తెలియకుండానే మనం అనేక అనారోగ్యకరమైన అలవాట్లను చేసుకుంటున్నాం. ఇవి మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. సైలెంట్ కిల్లర్ లాగా మన ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపిస్తాయి. మరి అటువంటి అనారోగ్యకరమైన అలవాట్లను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాంసాధారణంగా మన ఈ అలవాటుతో డేంజర్ మనలో చాలామంది రోజు కొన్ని పనులకు అలవాటు పడిపోయి ఉంటారు. అవి కాలక్రమేణా మనకు తెలియకుండానే మన ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాయి. మన ఆరోగ్యాన్ని రహస్యంగా దెబ్బతీసే సాధారణమైన చెడు అలవాట్లను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది ఎక్కువసేపు కూర్చుంటూ ఉంటారు. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల గుండెజబ్బులు, డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు దీర్ఘకాలికవ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు ఎక్కువ సేపు కూర్చోవడం మంచిది కాదు. ఈ వినియోగం తగ్గించండి చాలామంది ఆహారంలో అధికంగా చక్కెరను వినియోగిస్తూ ఉంటారు. దీనివల్ల ఊబకాయ బాధితులుగా మారుతారు. ఇన్సులిన్ నిరోధకత పెరగడంతో పాటు దంత క్షయం వంటి అనేక అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. కనుక అధిక చక్కెర వినియోగం కూడా మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. నిద్రలేమి సమస్యతో ఆరోగ్యానికి చేటు చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడతారు. దీర్ఘకాలిక నిద్రలేమి వలన అనేక దీర్ఘకాలికమైన వ్యాధులు వస్తాయని చెబుతున్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలని చెబుతున్నారు. ఇక చాలామంది పడుకునే ముందు స్మార్ట్ ఫోన్లు, టాబ్లెట్లు, కంప్యూటర్లు వంటి వాటిని వినియోగిస్తారు అయితే దీనివల్ల నిద్రలేమి సమస్య వస్తుంది. ఫలితంగా ఆరోగ్యం పాడవుతుంది. తక్కువ నీళ్ళు తాగటం కూడా ప్రమాదమే ఇంకా కొంతమంది చాలా తక్కువగా నీటిని తాగుతూ ఉంటారు. మీరు తక్కువగా తాగడం కూడా మన శరీరానికి హాని చేస్తుంది. మూత్ర సంబంధిత వ్యాధుల సంక్రమణ పెరుగుతుంది. ఇక సాధారణంగా పొరపాటుగా మనం పాటించే ఈ అలవాట్లు మానుకుంటే మంచిది. లేదంటే తీవ్ర ఇబ్బందిని ఎదుర్కోవాల్సి వస్తుంది.

# జామపండుతో ఆరోగ్య అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!



మన ఆరోగ్యాన్ని కాపాడడానికి పండ్లు ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి పండ్లలో జామపండు ఒకటి. జామ పండులో ఆరోగ్యానికి దోహదం చేసే పోషకాలు చాలానే ఉన్నాయి . జామ పండులో ఉండే పోషకాలు మనలను అనేకరకాల జబ్బుల నుండి కాపాడతాయి. జామపండు మనకు ఇచ్చే ఆరోగ్య రహస్యాలు తెలిస్తే తినకుండా కచ్చితంగా ఉండరు. జామ పండులో ఫుల్ పోషకాలు జామ పండులో విటమిన్ సి, విటమిన్ ఏ, విటమిన్ కే, కేలరీలు, పొటాషియం, కార్బోహైడ్రేడ్లు, డైటరీ ఫైబర్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ క్యాలరీలు, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ కారణంగా వీటిని ప్రతి రోజు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జామ పండు తినడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. జామపండుతో ఆరోగ్య ప్రయోజనాలు జామపండు తినటం కారణంగా శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. ఇక మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామపండు ఒక అద్భుత ఫలమని చెప్పాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు జామ పండ్లను ప్రతిరోజు తినొచ్చు. దీనిలో అధికంగా ఉండే ఫైబర్ కంటెంట్, అలాగే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కారణంగా ఇది డయాబెటిస్ బాధితులకు ఒక మంచి పండుగా చెప్పొచ్చు.జామపండు మనలను అంటువ్యాధుల బారినుండి కాపాడుతుంది. జామపండుతో రక్తపోటుకు చెక్ జామపండులో ఉండే పొటాషియం, సోడియం కారణంగా ఇది అధిక రక్తపోటును తగ్గించడానికి ఉపయోగపడుతుంది. జామ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జామపండు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచేందుకు సహాయపడుతుంది. జామ పండులో తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల ఇది బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే జామపండు జామ పండులో ఉండే ఫోలేట్ మన పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పీరియడ్స్ సమయంలో మహిళలకు వచ్చే నొప్పిని తగ్గిస్తుంది. జామపండు దృష్టిని మెరుగుపరుస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న జామపండును రోజుకు ఒకటి తింటే ఎంతో మంచిది. దీనివల్ల మనకు ప్రయోజనమే కానీ నష్టం లేదు. మెదడు పనితీరుకు, చర్మ ఆరోగ్యానికి జామపండు జామపండు నరాలకు పట్టుత్వాన్ని ఇస్తుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. జామపండులో విటమిన్ కే, విటమిన్ బి త్రీ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది.మెంతి గింజల నీటితో ఆరోగ్యంప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి.చిరంజీవి ఎవరో నాకు తెలియదు..!బరువును తగ్గించే మెంతి గింజల నీళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్



చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది.మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి.మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

# రాత్రి భోజనం తర్వాత ఇది ఒక్కటి తినండి.. మీ శక్తికి తిరుగుండదు!

భారతీయ గృహాలలో యాలకులు ఒక సాధారణ సుగంధ ద్రవ్యం. ఇది కేవలం ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత ఒక యాలకులు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి నోటి దుర్వాసనను తగ్గించడం వరకు అనేక విధాలుగా సహాయపడుతుంది. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తుంది. 1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. భోజనం తర్వాత అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. యాలకులలో ఉండే గుణాలు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ ఎంజైమ్‌లు ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. అంతేకాకుండా, యాలకులు కడుపులో గ్యాస్ ఉత్పత్తిని తగ్గించి, కడుపు ఉబ్బరాన్ని నివారిస్తాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల మరుసటి రోజు ఉదయం మీరు తేలికగా, హాయిగా ఉంటారు. నోటి దుర్వాసన అనేది చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల నోటి దుర్వాసనను తగ్గించవచ్చు. యాలకులలో ఉండే సుగంధ తైలాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడతాయి. యాలకులు లాలాజలాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఇది నోటిని శుభ్రంగా ఉంచడానికి తోడ్పడుతుంది. సహజమైన మౌత్ ఫ్రెషనర్‌గా యాలకులు పనిచేస్తాయి. రసాయనాలు కలిగిన మౌత్ వాష్‌లకు బదులుగా, యాలకులు ఒక సహజమైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం.' 3. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ శరీరంలో అనేక వ్యాధులకు కారణమవుతాయి. యాలకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్, గుండె జబ్బులు , ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల శరీరం రాత్రంతా యాంటీఆక్సిడెంట్లను గ్రహిస్తుంది, ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. 4. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు: యాలకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. శరీరంలో మంట అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. యాలకులు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కీళ్ల నొప్పులు, వాపులు , ఇతర ఇన్ఫ్లమేటరీ పరిస్థితులను తగ్గించడానికి సహాయపడుతుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల శరీరం రాత్రంతా మంటను తగ్గించుకోవడానికి సహాయపడుతుంది, ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. 5. రక్తపోటును నియంత్రిస్తుంది: యాలకులు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులు , స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. యాలకులలో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, యాలకులు రక్త నాళాలను విశ్రాంతింపజేస్తాయి, ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది రక్తపోటును తగ్గిస్తుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, ముఖ్యంగా అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.




# స్పోర్ట్స్ న్యూస్

## టీ20 ప్రపంచ కప్: క్రికెట్ కెనడాపై ఫిక్సింగ్ ఆరోపణలు.. చర్యలకు దిగిన ఐసీసీ!




టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై అద్భుత ప్రదర్శన చేసి వరుసగా రెండోసారి కప్పును ముద్దాడింది. అయితే ఈ మెగా టోర్నీ ముగిసి నెలన్నర రోజులు దాటినప్పటికీ ఓ అంశం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అదే గ్రూప్ స్టేజిలో కెనడా-న్యూజిలాండ్ మధ్య జరిగిన మ్యాచ్. కివీస్ సూపర్ 8లోకి రావడమే కష్టమనే పరిస్థితి నుంచి అజేయంగా ఫైనల్‌కు దూసుకొచ్చింది. గ్రూప్ స్టేజిలో కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా జట్టు ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. తాజాగా దీనిపై ఐసీసీ అవినీతి నిరోధక యూనిట్ దృష్టి పడింది.టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా గ్రూప్ స్టేజ్‌లో చెపాక్ వేదికగా కెనడా-న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో అనూహ్యంగా కెనడాపై కివీస్ ఘన విజయం సాధించి సూపర్ 8లోకి అడుగుపెట్టింది. ఆ పోరులో కెనడా క్రికెట్ బోర్డు ఫిక్సింగ్‌కు పాల్పడిందని ఆరోపిస్తూ ఇటీవల ఓ డాక్యుమెంటరీ పేర్కొంది. దానిపై ఐసీసీ విచారణ చేపడుతోందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. క్రికెట్ కెనడాకు సంబంధించిన వచ్చిన ఆరోపణలపై ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఆధ్వర్యంలో రెండు ఇన్వెస్టిగేషన్స్ టీమ్‌లు విచారణను మొదలుపెట్టినట్టు ఐసీసీ వర్గాలు పేర్కొన్నాయి.న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా వేసిన ఐదో ఓవర్ అనుమానాస్పదంగా మారిందని కెనడాకు చెందిన ఇన్వెస్టిగేటివ్ కార్యక్రమం 'ది ఫిఫ్త్ ఎస్టేట్' తెలిపింది. కేవలం టోర్నీకి మూడు వారాల ముందే బజ్వాను కెనడాకు కెప్టెన్‌గా బోర్డు నియమించింది. ఆ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లో 2 వికెట్లు కోల్పోయి కేవలం 35 పరుగులే చేసిన కివీస్.. బజ్వా వేసిన ఐదో ఓవర్లో 15 పరుగులు రాబట్టింది. అందులో ఒక నో బాల్, ఒక వైడ్ ఉండటం గమనార్హం. అక్కడి నుంచి మ్యాచ్ స్వరూపమే మారిపోయిందని సదరు డాక్యుమెంటరీ ఆరోపణ. అయితే ఇలాంటివాటిపై తమ ఏసీయూ ఇప్పటికిప్పుడు స్పందించే స్థితిలో లేదని ఐసీసీ తాత్కాలిక జీఎం ఆండ్రూ ఎఫ్‌గ్రేవ్ తెలిపారు. విచారణ తర్వాతే అసలు విషయం తేలుతుందని వెల్లడించారు. ఇక జట్టు ఎంపికకు సంబంధించి మాజీ కెనడా కోచ్ ఖుర్రమ్ చోహాన్ పాత్ర పైన కూడా విచారణ చేపట్టే అవకాశం ఉంది.ఫిబ్రవరి 17న చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత కెనడా జట్టు నిర్ణీత 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. ఓపెనర్ యువరాజ్ సమ్రా(110) సెంచరీ బాదాడు. లక్ష్య ఛేదనకు దిగిన కివీస్.. కేవలం 15.1 ఓవర్లలోనే ఆటను ముగించారు. గ్లెన్ ఫిలిప్స్(59×), రచిన్ రవీంద్ర(76×) అద్భుత ప్రదర్శనతో మ్యాచ్‌ను సులభంగా గెలిపించి సూపర్ 8లోకి అడుగుపెట్టారు.

## నా భర్త ఆరోగ్యంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. వినోద్ కాంబ్లీ భార్య



భారత అగ్రశేణి క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యంపై గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఆయన స్నేహితుడు కాంబ్లీ ఆరోగ్యం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. వినోద్ కాంబ్లీకి మెదడులో రక్తం గడ్డ కట్టిందని.. త్వరలోనే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందని వైద్యులు చెప్పినట్టు ఆయన వెల్లడించారు. అయితే ఈ విషయంపై వినోద్ కాంబ్లీ భార్య ఆండ్రియా హెవిట్ స్పందించారు. కాంబ్లీ ఆరోగ్యంపై వస్తోన్న వార్తలను ఆమె ఖండించారు.'దేవుడి దయ వల్ల వినోద్ కాంబ్లీ బాగానే ఉన్నారు. ఇప్పుడిప్పుడే ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోంది. కాంబ్లీ ఆరోగ్యంపై ఎవరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అందులో నిజం లేదు. అవన్నీ ఎవరూ నమ్మొద్దు' అని ఆండ్రియా తెలిపారు. దీంతో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలకు చెక్ పడినట్టైంది. 2024లో వినోద్ కాంబ్లీ కిడ్నీ సంబంధిత ఇన్ఫెక్షన్‌తో థానేలో ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. మితిమీరిన మద్యం, సిగరేట్లు తీసుకోవడం వల్లే ఆయన అనారోగ్యం బారిన పడినట్లు పలు నివేదికలు తెలిపాయి. ఆర్థికపరంగానూ ఇబ్బంది పడుతున్న కాంబ్లీకి టీమిండియా మాజీ క్రికెటర్లు అండగా నిలిచారు.

## ఐసీసీ సంచలన నిర్ణయం.. భారత్ లేకుండా టీ20 టోర్నీ

క్రికెట్ ప్రియులకు మరో క్రేజీ న్యూస్ వచ్చింది. జైషా నాయకత్వంలోని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. త్వరలో ఇంగ్లండ్ వేదికగా జరగనున్న మహిళల టీ20 ప్రపంచ కప్-2026కు ముందు ఓ సరికొత్త టోర్నీని ఐసీసీ ప్రకటించింది. ఈ కొత్త టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో ఉండనుంది. మహిళల కోసం ఐసీసీ ప్రకటించిన ఈ నయా టోర్నీకి టీ20 ఛాలెంజ్‌గా నామకరణం చేశారు.అసోసియేట్ దేశాలకు చెందిన జట్లకు తగిన గుర్తింపును కల్పించడమే లక్ష్యంగా ఈ టోర్నీని ఐసీసీ ప్రారంభించింది. అందుకే ఈ టోర్నమెంట్‌లో భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, వెస్టిండీస్, న్యూజిలాండ్, శ్రీలంక వంటి అగ్రశ్రేణి జట్లు పాల్గొనవు. ఈ టోర్నీ మొదటి సీజన్ రువాండాలోని కిగాలీ నగరంలో జరగనుంది. ఈ ఐసీసీ టీ20 ఛాలెంజ్ టోర్నీలో మొత్తం ఐదు జట్లు పాల్గొననున్నాయి.డబుల్ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో ఈ టోర్నీ ఏప్రిల్ 18 నుంచి మే 1 వరకు జరగనుంది. ప్రతి జట్టు ఇతర జట్లతో రెండేసి సార్లు తలపడుతుంది. గ్రూప్ దశలో ఒక్కో జట్టుకు 8 మ్యాచ్‌లు లభిస్తాయి. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు విజేతగా నిలుస్తుంది. ఈ ఐసీసీ మహిళల టీ20ఐ ఛాలెంజ్ తొలి ఎడిషన్ రువాండ(ఆఫ్రికా) , ఇటలీ(యూరప్), నేపాల్(ఆసియా), యూఎస్ఏ(అమెరికా), వనౌటు(ఈస్ట్ ఆసియా-పసిఫిక్) అనే ఐదు జట్ల మధ్య జరగనుంది .




## శ్రేయాస్ అయ్యర్ స్టన్నింగ్ క్యాచ్.. షాకైన సూర్య, రోహిత్..




ముంబై: శ్రేయాస్ అయ్యర్ తన ఫీల్డింగ్ స్కిల్స్‌తో అందరికీ షాకిచ్చాడు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన ఫీల్డింగ్ చేశాడు. బౌండరీ వద్ద గాలిలోకి ఎగురుతూ క్యాచ్ పట్టిన అతను.. ఆ తర్వాత బంతిని మైదానంలోకి విసిరేసి తన జిమ్నాస్టిక్ స్కిల్స్ ప్రదర్శించాడు. ఈ ఘటన ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో జరిగింది. ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా లాంగ్ ఆఫ్ మీదుగా భారీ షాట్ కొట్టాడు. లాంగ్ ఆన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయస్ అయ్యర్ ఆ బంతిని అందుకునేందుకు వచ్చాడు. అయితే దాదాపు బౌండరీ దాటి సిక్సర్ వెళ్తున్న ఆ బంతిని అయ్యర్ ఎగిరి అందుకున్నాడు. బ్యాలెన్స్ కోల్పోతున్న సమయంలో సమయస్ఫూర్తిని ప్రదర్శించాడు. బంతిని మైదానంలోకి విసిరేశాడు. అక్కడ ఉన్న ఫీల్డర్ బార్ట్‌లెట్ ఆ క్యాచ్‌ను పూర్తి చేశాడు. స్కోరు బోర్డు లెక్కల్లో ఈ క్యాచ్ బార్ట్‌లెట్ ఖాతాలోకి వెళ్లినా.. అయ్యర్ ఫీల్డింగ్ మాత్రం హైలెట్‌గా నిలుస్తుంది.ఐపీఎల్ చరిత్రలోనే ఇదో అద్భుతమైన ఫీల్డింగ్ ఘట్టంగా పేర్కొంటున్నారు. అయితే ముంబై ప్లేయర్ల డగౌట్ ప్రాంతం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. అయ్యర్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అక్కడ కూర్చుకున్న ముంబై బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ షాకయ్యారు. క్షణాల్లో జరిగి పోయిన ఆ క్యాచింగ్ స్టంట్‌ను చూసి సూర్యకుమార్ నోరువెళ్లబెట్టాడు. ఇక రోహిత్ కూడా ఏంటా క్యాచ్ రీతిలో సంకేతం ఇచ్చాడు.

## గుజరాత్‌పై వరుణ్ చక్రవర్తి విజృంభణ చూస్తాం: కార్తిక్ త్యాగి



ఐపీఎల్2026లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్ జరగనుంది. రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు కేకేఆర్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఆ జట్టు ఖాతాలో ఉన్న ఏకైక పాయింట్ కూడా వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడం వల్ల వచ్చింది. అలానే ఈ సీజన్‌లో వరుణ్ చక్రవర్తి ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వడం లేదు. వికెట్ల కోసం అతడు పరితపిస్తున్నాడు. తాను బరిలోకి దిగిన మూడు మ్యాచుల్లోనూ భారీగానే పరుగులు సమర్పించాడు.గుజరాత్‌తో మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వరుణ్ చక్రవర్తిపై కేకేఆర్ యువ పేసర్ కార్తిక్ త్యాగి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అహ్మదాబాద్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందని.. ఈ మ్యాచ్‌లో వరుణ్ పుంజుకొంటాడని త్యాగి వ్యాఖ్యానించాడు. ప్రతి క్రికెటర్‌కూ క్లిష్టమైన దశ ఎదురవుతూనే ఉంటుందని, ఒక్కోసారి ప్రదర్శన మెరుగ్గా ఉన్నా.. పిచ్ పరిస్థితులు ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నాడు. ఇలాంటివాటి నుంచి నేర్చుకొనేందుకు అవకాశాలు లభిస్తాయని, మెరుగ్గా రాణించి అత్యుత్తమ బౌలర్‌గా మారేందుకు ఛాన్స్ ఉందని త్యాగి అన్నాడు.వరుణ్ చక్రవర్తి కూడా ఇదే దశలో ఉన్నాడనుకుంటున్నానని, గుజరాత్ మ్యాచ్ లో తప్పకుండా బలంగా పుంజుకొని వస్తాడని కార్తిక్ ఆశాభావం వ్యక్తం చేశాడు. కొన్నిసార్లు అదృష్టం కూడా కలిసి రాకపోవచ్చని, జట్టుగా తాము మరోసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపాడు. విజయం సాధించేందుకు తమ ప్రణాళికలను అమలు చేస్తామని త్యాగి వెల్లడించాడు.

## బుమ్రాకు అందుకే వికెట్లు రావడం లేదు: ఇర్ఫాన్ పఠాన్

ఐపీఎల్ 2026లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంకా వికెట్ల ఖాతా తెరవలేదు. కట్టుదిట్టంగా బంతులేసే బుమ్రా.. ఇప్పుడు భారీగా పరుగులు ఇచ్చేస్తున్నాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి.. ఇప్పటి వరకు ఒక్క వికెట్ కూడా తీయకపోవడం అభిమానులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. జట్టు కష్టాల్లో ఉంటే ఆదుకునే అతడు.. ఇప్పుడు ఇలా అవ్వడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. బుమ్రాకు ఏమైందంటూ అభిమానులు సోషల్ మీడియాలో తెగ చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుమ్రాకు టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఓ కీలక సూచన చేశాడు.'బుమ్రా బౌలింగ్‌కు వస్తున్నాడంటే వికెట్ పడుతుందనే అనుకుంటారు. అయితే ప్రస్తుతం అదే జరగడం లేదు. అతడి ఫామ్‌తో ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ బుమ్రా స్పీడ్ సగటు 130కిమీ మాత్రమే ఉంది. ఇక స్లో బంతులను కూడా ఇటీవల ఎక్కువగా సంధించాడు. దాదాపు 44శాతం ఇలాంటి బాల్స్ విసిరాడు. అంటే ప్రతి రెండు బంతుల్లో ఒకటి స్లో బాల్. అలా ఎందుకు వేస్తున్నాడు? అనే విషయాన్ని అతడు విశ్లేషించుకోవాలి. ఒకవేళ ఎక్కువ స్పీడ్‌తో బౌలింగ్ చేసి.. స్లో బంతులను తగ్గిస్తే వికెట్లు వస్తాయని అనుకుంటున్నా. ఇది చాలా సింపుల్ పరిష్కారం.బుమ్రాకు ప్రత్యేకంగా కోచింగ్ అవసరం లేదు. అయితే బౌలింగ్ తీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. వేగంగా బౌలింగ్ చేస్తూ.. అప్పుడప్పుడు స్లో బంతులను విసిరితే ప్రత్యర్థి బ్యాటర్లు ఇబ్బందిపడే అవకాశం ఉంటుంది' అని ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. గురువారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ బుమ్రా 4 ఓవర్లు వేసి 41 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.





# సినిమా




## పూరీ- సేతుపతి ప్రాజెక్ట్.. సైలెన్స్ కు కారణమేంటి?




: డేరింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం.. టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఆ సినిమాపై మొదటి నుంచే ఆసక్తి నెలకొంది. అయితే తాజాగా ఆ ప్రాజెక్ట్ పై నెలకొన్న సైలెన్స్ ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. 00:00 / 02:25 సినిమాలో విజయ్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుండగా, టబు, దునియా విజయ్ కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కొన్ని రోజుల క్రితం విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ తో పాటు టైటిల్ ను అధికారికంగా ప్రకటించింది. అప్పటివరకు బెగ్గర్ అనే టైటిల్ ప్రచారంలో ఉన్నప్పటికీ, చివరికి స్లమ్ డాగ్.. 33 టెంపుల్ రోడ్ అనే పేరు ఖరారు చేసింది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో విజయ్ సేతుపతి పూర్తిగా భిన్నమైన గెటప్ లో కనిపించారు. బిచ్చగాడి వేషధారణలో, కళ్ళజోడు ధరించి, చేతిలో రక్తంతో తడిసిన కత్తి పట్టుకుని ఉన్న ఆయన లుక్ ఆకట్టుకుంది. బ్యాక్ గ్రౌండ్ లో చెల్లాచెదురుగా ఉన్న డబ్బు కట్టలు, పోస్టర్ కు మరింత ఇంటెన్స్ ఫీలింగ్ తీసుకొచ్చాయి. 'మురికివాడల నుంచి ఎవరూ ఆపలేని తుఫాను వస్తుంది' అనే క్యాప్షన్ కూడా షేర్ చేయడంతో సినిమాలో హీరో పాత్ర ఎంత రఫ్ గా ఉంటుందో అర్థమవుతోంది. అయితే సినిమాను పూరీ కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాథ్, చార్మి కౌర్ కలిసి నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై జేబీ నారాయణరావు కూడా సహనిర్మాతగా ఉన్నారు. యానిమల్ ఫేమ్ మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఆ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే మూవీ షూటింగ్ గత ఏడాది జూలైలో ప్రారంభమై కేవలం ఐదు నెలల్లో పూర్తి అయినట్లు సమాచారం. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ముగిసినట్టు టాక్ వినిపిస్తోంది. అయితే అంత స్పీడ్ గా పనులు పూర్తయినా, చిత్ర యూనిట్ నుంచి వరుస అప్డేట్స్ లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ముఖ్యంగా విడుదల తేదీపై ఎలాంటి క్లారిటీ లేకపోవడం, ప్రమోషన్స్ ప్రారంభించకపోవడం అభిమానుల్లో సందేహాలు రేకెత్తిస్తోంది. ఇవాళ శస్త్రచికిత్స ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఎందుకు మౌనం పాటిస్తుందనే దానిపై ఇండస్ట్రీలో వివిధ రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొందరి అభిప్రాయం ప్రకారం... తమిళనాడు ఎన్నికల తర్వాత ప్రమోషన్స్ ప్రారంభించే ఆలోచనలో ఉన్నారట. మరికొందరు మాత్రం డిస్ట్రిబ్యూషన్, బిజినెస్ డీల్స్ పూర్తయ్యాకే ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నారని చెబుతున్నారు. ఏదేమైనా చిత్ర యూనిట్ త్వరలో స్పష్టత ఇస్తుందా? లేక మరికొంత కాలం సైలెన్స్ కొనసాగుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరేం జరుగుతుందో అంతా వేచి చూడాలి.

## బాహుబలి యానిమేషన్ మూవీ.. అప్పుడే ఇంటర్నేషనల్ లెవెల్ లో..

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బాహుబలి ఫ్రాంచైజీ మరోసారి వార్తల్లో నిలిచింది. దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆ మూవీల తర్వాత, ఇప్పుడు అదే కథా ప్రపంచాన్ని యానిమేషన్ రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బాహుబలి: ది ఎటర్నల్ వార్ పేరుతో రూపొందుతున్న ఆ యానిమేషన్ చిత్రం అప్పుడే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ సంచలనం సృష్టిస్తోంది. వరల్డ్ ఫేమస్ యానిమేషన్ వేడుకల్లో ఒకటైన ఎన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ కు ఎంపిక కావడం విశేషం. యానిమేషన్ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆ ఫెస్టివల్ లో స్థానం దక్కడం భారతీయ యానిమేషన్ సినిమాలకు గర్వకారణంగా నిలుస్తోంది. ఇప్పటి వరకు హాలీవుడ్, యూరోప్ దేశాల సినిమాలే ఎక్కువగా ప్రాధాన్యం పొందిన ఆ వేదికపై, బాహుబలి యానిమేషన్ చిత్రం చోటు దక్కించుకోవడం విశేషం. బాహుబలి సిరీస్ చిత్రాలు.. భారతీయ సినిమాకు కొత్త దిశ చూపించాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. లైవ్ యాక్షన్ సినిమాల రూపంలో ఇప్పటికే భారీ విజయాలు సాధించిన ఆ కథ.. ఇప్పుడు యానిమేషన్ రూపంలో మరింత విస్తరించనుంది. బాహుబలి: ది ఎటర్నల్ వార్ ద్వారా మాహిష్మతి సామ్రాజ్యానికి చెందిన కొత్త కథలు, పాత్రలు, యుద్ధ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. ఆ యానిమేషన్ చిత్రానికి ప్రముఖ దర్శకుడు ఇషాన్ శుక్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన గతంలో రూపొందించిన యానిమేషన్ ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో.. బాహుబలి యానిమేషన్ చిత్రంపై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. హై టెక్నికల్ వాల్యూస్ తో ఆ సినిమాను తెరకెక్కించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇక నిర్మాణ బాధ్యతలు ఆర్కా మీడియా



వర్క్స్ సంస్థతో పాటు రాజమౌళి టీమ్ నిర్వహిస్తోంది. బాహుబలి సిరీస్ ను నిర్మించిన అదే సంస్థ.. యానిమేషన్ రూపంలో కూడా అదే స్థాయి క్వాలిటీని అందించేందుకు కృషి చేస్తోంది. భారీ బడ్జెట్, మోడ్రన్ టెక్నాలజీతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మొత్తానికి ఫేమస్ ఫిల్మ్ ఫెస్టివల్ కు ఎంపికవ్వడంతో భారతీయ యానిమేషన్ రంగానికి అంతర్జాతీయ వేదికపై మరింత గుర్తింపు లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇవాళ శస్త్రచికిత్స ఇప్పటివరకు బాలీవుడ్, టాలీవుడ్ లైవ్ యాక్షన్ సినిమాలు మాత్రమే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందగా, ఇప్పుడు యానిమేషన్ రంగం కూడా అదే దిశగా అడుగులు వేస్తోంది. మొత్తానికి బాహుబలి: ది ఎటర్నల్ వార్ కేవలం ఒక యానిమేషన్ సినిమా మాత్రమే కాదు, భారతీయ కథలు ప్రపంచానికి పరిచయం చేసే మరో గొప్ప ప్రయత్నంగా నిలుస్తోంది. మరి ఆ చిత్రం ఫెస్టివల్ లో ఎలా మెప్పిస్తుందో, ఎలాంటి అవార్డులు సాధిస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

## కియారా ఆ రిస్క్ చేస్తుందా?

పాన్ ఇండియా లెవల్‌లో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా ఇప్పుడు కేవలం కంటెంట్ వల్లే కాదు, కాంట్రవర్సీ వల్ల కూడా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కియారా అద్వానీ చుట్టూ తిరుగుతున్న ఓ బోల్డ్ సీన్ వివాదం ఇండస్ట్రీలో పెద్ద డిబేట్‌కు దారి తీసింది.



ఇప్పటివరకు గ్లామర్ పాత్రల్లో కనిపించినా, ఎప్పుడూ ఒక లిమిట్‌లోనే ఉన్న కియారా, ఈసారి కథ డిమాండ్ మేరకు ఓ సాహసోపేత సన్నివేశంలో నటించిందనే టాక్ వినిపిస్తోంది. అయితే ఫైనల్ అవుట్‌పుట్ చూసిన తర్వాత, ఆ సీన్ తన పబ్లిక్ ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందేమోనని ఆమె ఆందోళన చెందుతూ, దాన్ని తొలగించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత హీరోయిన్‌గా తీసుకునే నిర్ణయాల్లో మార్పు వస్తుందా అనే ప్రశ్న కూడా ఈ సందర్భంలో ముందుకు వచ్చింది. పెళ్లి తర్వాత పబ్లిక్ పర్సెప్షన్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టడం సహజమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే టైమ్ లో డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తన కథకు ఆ సీన్ కీలకమని భావిస్తే, హీరోయిన్ కంఫర్ట్ కూడా అంతే ముఖ్యమని మరో వర్గం చెబుతోంది. దీంతో క్రియేటివ్ ఫ్రీడమ్, నటీనటుల వ్యక్తిగత ఇమేజ్ మధ్య ఉన్న సున్నితమైన సమతౌల్యం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో అసలు హైలైట్ అవుతున్నది బజ్ మరియు రిస్క్. ఒకవేళ ఆ సీన్‌ను సినిమాలో ఉంచితే, రిలీజ్‌కు ముందే భారీ పబ్లిసిటీ రావడం ఖాయం. సోషల్ మీడియాలో ట్రెండింగ్, డిబేట్లు, కాంట్రవర్సీలు.. అన్నీ కలిసి సినిమాకు ఫ్రీ హైప్ తెచ్చే అవకాశం ఉంది. కానీ అదే సమయంలో నెగటివ్ ట్రోలింగ్, విమర్శలు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వచ్చే రియాక్షన్ కూడా పెద్ద రిస్క్‌గా మారొచ్చు. ఈ హైప్ సినిమాకి ప్లస్ అవుతుందా? లేక అసలు కథను మింగేస్తుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఇంకా యష్ లాంటి పాన్ ఇండియా స్టార్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం వల్ల ఈ వివాదం ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిపై ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారు? సినిమా మీద అంచనాలు పెరుగుతాయా? లేక ఈ కాంట్రవర్సీ నెగటివ్‌గా మారుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, హీరోయిన్స్‌పై ఇప్పటికీ ఇమేజ్ ప్రెజర్ ఉందా? బోల్డ్ సీన్స్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ ఉన్నాయా? అనే ఫెమినిస్టు చర్చలు కూడా తెరపైకి వస్తున్నాయి. మొత్తానికి, ఈ ఒక సీన్ చుట్టూ తిరుగుతున్న చర్చ ఇప్పుడు కేవలం ఓ సినిమా విషయాన్ని దాటి, ఇండస్ట్రీలోని పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది.



## తుడరుం డైరెక్టర్‌తో లాలిటన్ మరో క్రైమ్ థ్రిల్లర్!

సీనియర్ హీరోలంతా ఇప్పుడు ఫుల్ స్పీడుతో సినిమాలు చేస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వ్యవహార శైలి ఇందుకు పూర్తి భిన్నం. స్వతహాగా మలయాళంలో రాకెట్ స్పీడుతో సినిమాలని పూర్తి చేసే మోహన్ లాల్ మిగతా భాషల హీరోలకు మించి ఏడాదికి మూడు నాలుగు సినిమాల్లో నటిస్తుంటారు. గత ఏడాది కూడా ఇదే పంథాలో సినిమాలు చేసిన మోహన్ లాల్ వాటిని పూర్తి చేసి మరో మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు.ఇప్పటికే మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో కలిసి కొన్నేళ్ల విరామం తరువాత భారీ మల్టీస్టారర్‌మూవీ 'పేట్రియాట్'ని పూర్తి చేశారు. మహేష్ నారాయణన్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ మే 1న భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇక దీనికి ముందు ఇప్పటికే 'దృశ్యం 3'ని పూర్తి చేసిన మోహల్ లాల్ దీన్ని మే 21కి థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. దీనిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే రెండు భాగాలు సూపర్ హిట్ కావడం, స్టోరీలో సస్పెన్స్ అలాగే కొనసాగుతుండటం.. థర్డ్ పార్ట్‌కు క్యారీ కావడంతో పార్ట్ 3 కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'జైలర్ 2'లో అతిథి పాత్రలోనూ అలరించనున్న లాలిటన్ తాజాగా మరో క్రేజీ థ్రిల్లర్‌ని స్టార్ట్ చేశారు. గత ఏడాది తరుణ్ మూర్తి డైరెక్షన్‌లో మోహన్ లాల్ చేసిన మూవీ 'తుడరుం. క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా మలయాళ, తమిళ, తెలుగు భాషల్లో విడుదలై రూ. 200 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి అందరిని ఆశ్చర్చానికి గురి చేసింది. ఇప్పుడు ఇదే బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో మరో యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. దీనికి 'అతిమనోహరం' అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. చాలా ఏళ్ల విరామం తరువాత మీరా జాస్మిన్ తో మోహన్ లాల్ చేస్తున్న సినిమా ఇది. మోహన్ లాల్ నటిస్తున్న 366వ సినిమా ఇది. ఇందులో మోహన్ లాల్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. జనవరి 23న ఫస్ట్ షెడ్యూల్ స్టార్ట్ అయింది. తాజాగా పూర్తయింది. ఉస్మాన్ నిర్మిస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఉన్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**